నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 7 డిసెంబర్ 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు 12

## వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు



వివరాలు 2లో

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా
# కాంగ్రెస్ పాలన

### ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


**హైదరాబాద్, డిసెంబర్ 6(నినాదం): డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.**



గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిరదన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం ప్రభుత్వం పై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. భవిష్యత్తులో అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని. అన్ని రంగాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ తయారు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రపంచం ముంగిట
# మరో పెనుముప్పు

### దడపుట్టిస్తున్న బ్లీడిరగ్ ఐ వైరస్..
### 15 రోజుల్లో 150 మంది మృత్యువాత
### చికిత్సలేక ఇళ్లలోనే చనిపోతున్న జనాలు



న్యూఢల్లీ, డిసెంబర్ 6(నినాదం): ప్రపంచ దేశాలు 'బ్లీడిరగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి న్కెరుతి కాంగోలో తొలిసారి బయటపడిరది. ఈ అంతుచిక్కని వ్యాధి కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహెూమాన్ని సృష్టిస్తుంది. కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మరణాలను గల కారణాలను అన్వేషించడానికి రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది.

వివరాలు 2లో

# అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

### కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది
### బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చింది
### తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్, డిసెంబర్ 6(నినాదం): కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు.ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు.

## వైభవంగా అమ్మవారి పంచమీ తీర్థం

తిరుపతి, : తిరుచానూరులోని పద్మావతి అమ్మవారు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అఖరు రోజు శుక్రవారం పంచమి తిథిని పురస్కరించుకుని అశేష భక్తజనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. పద్మ పుష్కరిణిలో స్నానం ఆచరించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందారు. ముందుగా పంచమి తీర్థ మండపంలో అమ్మవారికి, చక్రత్తాళ్వార్‌కు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించిన పూలమాలలు, కిరీటాలు భక్తులకు కనువిందు చేశాయి. అంతకుముందు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఈవో, అదనపు ఈవోలకు టీటీడీ తరుపున సారెను అందజేశారు. సారెకు ప్రత్యేక పూజలు చేశారు. పసుపు-కుంకుమ, చందనం, పట్టుచీరతో పాటు రూ కోటి 20 లక్షలతో వెచ్చించి ప్రత్యేకంగా తయారు చేయించిన స్వర్ణ కిరీటం, వజ్రాలహారం, గాజులు, దుద్దెలు సారెగా సమర్పించారు.

## డీప్ టెక్నాలజీతో

# ఉపాధి అవకాశాలు

### నారా చంద్రబాబునాయుడు

అమరావతి, డిసెంబర్ 6 (నినాదం): ఏపీలో డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని సీఎం చంద్రబాబు అన్నారు. వంద శాతం గ్రీన్ ఎనర్జీకి వెళ్ళాలి అనేది మా ప్రభుత్వం లక్ష్యమని వెల్లడిరచారు. విశాఖపట్నంలో నిర్వహించిన డీప్‌టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ మారాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని పేర్కొన్నారు. టెక్నాలజీ జీవితంలో ఒక భాగంగా మారిందని అన్నారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతున్నారని, విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణులుల్ల 30శాతం తెలుగువారే ఉండడం గర్వకారణమని వెల్లడిరచారు. ఎన్ని ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే, అన్ని ఎక్కువ రాయితీలు మా ప్రభుత్వం ఇస్తుందని , పెట్టుబడులతో వస్తున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. నదుల అనుసంధానంతో నీటి కొరత అనేదే ఉండదు. ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్‌గా ఏపీ మారబోతోందని తెలిపారు. అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని అన్నారు. రాష్ట్రానికి ఉన్న వనరుల్లో తీరప్రాంతం ఒకటని, తీర ప్రాంతాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరగడంతో పాటు రాష్ట్రా ఆదాయం గణనీయంగా పెరుగుతుందని వెల్లడిరచారు. గత ప్రభుత్వ నిర్వాకంతో వచ్చిన అనేక సమస్యలను అధిగమిస్తున్నామని, . సెకండ్ క్వార్టర్ లో, దేశ గ్రోత్ రేట్ 8 % అయితే, ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ 8.75% కి వచ్చామని తెలిపారు.

# బ్యాంకు ఖాతాకు 4 నామినీలు.. లోక్‌సభలో బిల్లు ఆమోదం!


**న్యూఢల్లీ, డిసెంబర్ 6 (నినాదం)** బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ బిల్లు ఒక బ్యాంకు ఖాతాలో 4 నామినీలను జోడిరచడానికి అందిస్తుంది. కొత్త బ్యాంకింగ్ చట్టం బిల్లులో డిపాజిటర్లకు మెరుగైన రక్షణ, ప్రైవేట్ బ్యాంకుల్లో మెరుగైన సేవలందించే అంశాలు కూడా ఉన్నాయి. క్లెయిమ్ చేయని షేర్లు, బాండ్‌లు, డివిడెండ్‌లు, వడ్డీ లేదా రిడెంప్షన్ ఆదాయాలను విద్య నిధికి బదిలీ చేయడానికి బిల్లు సులభతరం చేస్తుంది. ఇది పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుతుంది. బదిలీ, వాపసు క్లెయిమ్‌ల కోసం సౌకర్యాన్ని అందిస్తుంది. బిల్లులోని ఇతర ముఖ్యమైన సవరణలు బ్యాంక్ డైరెక్టర్ల కోసం గణనీయమైన వడ్డీని అందుకోవడం గురించి కూడా ఉన్నాయి. దాదాపు ఆరు దశాబ్దాలుగా ఎలాంటి మార్పు లేకుండా ఉన్న ఈ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచాలనే నిబంధన బిల్లులో ఉంది.కోవిడ్ 19 మహమ్మారి కారణంగా ఏర్పడిన సమస్యల తర్వాత బ్యాంకింగ్ చట్ట సవరణ బిల్లులో ఈ ప్రధాన మార్పులు చేశారు. ఇప్పుడు ఒక నామినీకి బదులుగా 4 నామినీలు యాడ్ చేసేందుకు అనుమతి ఉంటుంది. ఖాతాదారుడు మరణించిన తర్వాత డబ్బు ఉపసంహరణను సులభతరం చేయడం దీని ఉద్దేశ్యం.డిపాజిటర్లు ఏకమొత్తం నామినేషన్‌ను ఎంచుకోవడానికి బిల్లు అనుమతిస్తుంది. నామినీకి నిర్ణీత శాతం షేర్లు లేదా సీక్వెన్షియల్ నామినేషన్ కేటాయించబడిన చోట నామినీ వయస్సు ప్రకారం బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తం అందిస్తారు. ఈ మార్పు హోమ్ లోన్‌లకు యాక్సెస్‌ను సులభతరం చేస్తుందని, బ్యాంకింగ్ ప్రక్రియలలో ఆలస్యం తగ్గుతుందని భావిస్తున్నారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత బ్యాంకులు తమ నివేదికలను ప్రతి శుక్రవారం కాకుండా ప్రతి పక్షం రోజుల చివరి రోజున రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పిస్తాయి. దీనితో పాటు నోటిఫై చేయని బ్యాంకులు మిగిలిన నగదు నిల్వలను నిర్వహించాలి. సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌ను రాష్ట్ర సహకార బ్యాంకు బోర్డులో పనిచేయడానికి కూడా బిల్లు అందిస్తుంది.బిల్లులో మరో ముఖ్యమైన మార్పు చేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇప్పటి వరకు ఏడేళ్లపాటు ఖాతాలో ఎలాంటి లావాదేవీలు లేకుంటే అది ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ సవరణ తర్వాత ఖాతాదారుడు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ నుండి మొత్తం రీఫండ్‌ను క్లెయిమ్ చేయవచ్చు.

# ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

**దడపుట్టిస్తున్న బ్లీడిరగ్ ఐ వైరస్..**

**15 రోజుల్లో 150 మంది మృత్యువాత**

**చికిత్సలేక ఇళ్లలోనే చనిపోతున్న జనాలు**



న్యూఢల్లీ, డిసెంబర్ 6(నినాదం): ప్రపంచ దేశాలు 'బ్లీడిరగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడిరది. ఈ అంతుచిక్కని వ్యాధి కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహోమాన్ని సృష్టిస్తుంది. కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మరణాలను గల కారణాలను అన్వేషించడానికి రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది. అక్కడి ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలిన్కెర్ యుంబా ప్రకారం. దీని అనారోగ్య లక్షణాలు ఫ్లూని పోలి ఉన్నట్లు తెలిపారు. రోగుల్లో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, దగ్గు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి చికిత్స అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులు తమ ఇళ్లలోనే మృత్యువాత పడుతున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఆరోగ్య అధికారులు సమస్యాత్మక ప్రదేశాల్లో జనాల అనారోగ్యంపై నిఘా ఉంచారు. ఇది అంటువ్యాధని, మృతదేహాల దరిదాపుల్లోకి కూడా ఎవ్వరూ రావొద్దంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడి ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి, వైద్య సామాగ్రిని సరఫరా చేయాలని ఆరోగ్య మంత్రి అపోలిన్కెర్ యుంబా దేశీయ, విదేశీ భాగస్వాముల సహాయం కోరారు. రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. స్థానిక ఎపిడెమియాలజీ ప్రకారం, ఈ వ్యాధి మహిళలు, పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య వేగంగా పెరుగుతోందని, ఒక్క నవంబర్ 25వ తేదీన దాదాపు 67 మరణాలు నమోదైనట్లు అక్కడి ఆరోగ్య అధికారులు వెల్లడిరచారు. చైనా నుంచి శరవేగంగా ప్రపంచ దేశాలకు ప్రయాణించిన కోవిడ్ -19 వ్యాప్తితో కోట్లాది మంది ప్రాణాలు వదిలారు. కాంగోలో విజృంభిస్తున్న ఈ కొత్త వైరస్‌ను కట్టడి చేయకుంటే మరోమారు ప్రమదం ముంచుకొచ్చే అవకాశం ఉందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

# వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ

న్యూఢల్లీ,డిసెంబర్ 6 (నినాదం): వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడు భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు నిర్ణయాన్ని తొలుత సీబీఐ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. సీబీఐ సవాలు చేసిన తరువాత భాస్కర్ రెడ్డి బెయిల్ రద్దుపై వివేకా కుమార్తె సునీతా మరో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ప్రతివాదుల్కెన భాస్కర్ రెడ్డి, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది. గతంలో సీబీఐ దాఖలు చేసిన భాస్కర్ రెడ్డి బెయిల్ రద్దు పిటీషన్‌తో సునీతా పిటీషన్‌ను ధర్మాసనం జతచేస్తూ.. తదుపరి విచారణను మార్చి మొదటి వారానికి వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును సీబీఐ విచారిస్తోంది. దాదాపు హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఈ దారుణానికి ఒడిగట్టింది ఎవరనే దానిపై అధికారికంగా స్పష్టత రాలేదు. ఈ హత్య చేసిందేవరో కోర్టు తుది తీర్పు తర్వాతనే తేలనుంది. సీబీఐ సుదీర్ఘకాలంగా కేసును విచారిస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత ఈ కేసు విచారణలో స్పీడ్ తగ్గింది. భాస్కర్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సీబీఐ సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై గత నెల నవంబర్ 29న సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అనంతరం భాస్కర్ రెడ్డికి నోటీసులు జారీచేస్తూ... తదుపరి విచారణ మార్చికి వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో మరో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ భాస్కర్ రెడ్డి తనయుడు, కడప ఎంపీ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నించినా.. కుదరలేదు. చివరికి తెలంగాణ హైకోర్టులో ఆయన ముందస్తు



బెయిల్ పొందడంతో అవినాష్ అరెస్ట్ విషయం వెనక్కి వెళ్లిపోయింది. ఇంత జరుగుతున్నా.. వివేకానంద రెడ్డి హత్య ఎందుకు జరిగింది.. ఈ హత్యలో ఎవరు పాత్రదారులు.. ఎవరు సూత్రదారులు అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు విచారణ పూర్తి చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన తర్వాత.. న్యాయ స్థానం తీర్పు తర్వాత ఈ హత్యలో దోషులు ఎవరో అధికారికంగా తేలుతుంది. జగన్మోహన్ రెడ్డి అవినాష్ రెడ్డిని కాపాడుతూ వస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అవినాష్ రెడ్డిని కస్టడీలోకి తీసుకుని సీబీఐ అధికారులు విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని.. అదే జరిగితే మాజీ సీఎం జగన్‌తో పాటు ఆమె భార్య భారతి ఇరుక్కునే అవకాశం ఉండటంతోనే అవినాష్ రెడ్డిని జగన్ కాపాడుతున్నారనే చర్చ జరుగుతోంది. ఎంపీ టికెట్ కోసమే ఈ హత్యను చేసినట్లు కేసులోని కొందరు సాక్ష్యులు, నిందితులు ఇప్పటికే చెప్పారు. దీంతో ఈ విషయం బయటకు వస్తే వైసీపీతో పాటు జగన్ రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉండటంతోనే జగన్ నిందితులకు అండగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది.

# విద్యార్థులకు స్టేషనరీ అందజేత



**కోరుట్ల, డిసెంబర్ 6(నినాదం న్యూస్) :** కోరుట్ల మండలంలోని చిన్న మెట్ పల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల్లో శుక్రవారం ఆశ్రీ సొసైటీ ఫౌండెషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, స్టేషనరీ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రీ సొసైటీ ఫౌండర్ ప్రపూర్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదవాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అన్ని అవకాశాలను పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ ,గ్రామస్తులు సందిరెడ్డి తిరుపతి, విజయ్, భూమేష్,మహేష్, ఋతిక్, ఉపాధ్యాయులు రమేష్, శశిధర్, నాగరాజు,శివప్రసాద్, రాజేశ్వర్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగు బంగారం.. మల్లికార్జున ఆలయం





**గొల్లపల్లి, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా శుక్రవారం మల్లన్న పెటలో నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి అతి సమీపంలో గొల్లపల్లి మండలం మల్లన్న పేటలో మల్లికార్జున స్వామి ఆలయం కలదు. ప్రతి సంవత్సరం మార్గశిర మాస శుద్ధ పంచమి నుంచి ఏడు వారాలపాటు (ఆది బుధ) ఉత్సవాలు ఈనెల 29 వరకు కొనసాగుతాయి. స్వామిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకునేందుకు అనేక దూర ప్రాంతాల్లోని భక్తులు వచ్చేస్తుంటారు. ప్రతి సంవత్సరం దినదినాభివృద్ధి చెందుతున్న మల్లన్న పేట ఉత్సవాలకు వేదిక అయింది. ఉత్సవాలలో దండి వారంకు ప్రత్యేకంగా వేలాది సంఖ్యలు భక్తులు విచ్చేస్తుంటారు.

**మల్లన్న ఆలయానికి గల ప్రాముఖ్యత...**

మల్లన్న పేట పేరుకు చరిత్ర గలదు. ఆ గ్రామంలో పలురు రు దొంగలు ఇళ్లలోకి చొరబడి దొంగ దొంగతనం చేసి పారిపోతున్నారు. గమనించిన గ్రామస్తులు దొంగలను వెంబడించడంతో వారు అక్కడే ఉన్న బండరాలను చాటు చేసుకుని తప్పించుకున్నారు. ఆ సమయంలోనే అక్కడ బండకు మల్లన్న స్వామి విగ్రహం కనబడటంతో గ్రామస్తుల భారి నుండి రక్షిస్తే ఆలయ నిర్మిస్తామని మొక్కుకోవడంతో సురక్షితంగా బయటపడ్డారు. వెంటనే అక్కడే ఉన్నారా బండరాళ్లతో రాత్రికి రాత్రే గుడికి నిర్మించాలని, అందుకే దొంగ మల్లన్న పేరు వచ్చినట్లు గ్రామస్తులు పేర్కొంటారు. శాసనాల ప్రకారం కాకతీయుల కాలంలో చాణిక్య రాజులు నిర్మించినట్టు కనబడుతున్నాయి. మల్లన్న పేటలో జరిగే ఉత్సవాలకు మండలం నుంచి కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అదిలాబాద్ నిజామాబాద్ జిల్లాల నుండి భక్తులు విచ్చేస్తుంటారు. ఇక్కడికి వచ్చిన భక్తులు తప్పనిసరిగా భోనం చెల్లించుకుంటారు. కొత్తగా వచ్చిన బియ్యంతో బోనం, నూనె లేకుండా అన్ని కూరగాయలతో కలిపి కూర వండి నైవేద్యంగా సమర్పిస్తారు. ఒగ్గు కళాకారుల చప్పులతో మహిళలు బోనాల్ని తలపై పెట్టుకొని ఆలయం చుట్టూ తిరిగి స్వామి వారికి సమర్పిస్తారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను

# ఆన్ లైన్‌లో నమోదు చేయాలి



### -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**రాయికల్, డిసెంబర్ 6(నినాదం న్యూస్) :** సమగ్ర ఇంటింటి సర్వే డాటాను తప్పులు దొర్లకుండా ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సమగ్ర కుటుంబ సర్వే డాటా ఆన్లైన్లో నమోదు చేసిన ఎంట్రీ డేటాను పరిశీలించారు. అనంతరం వార్డుల వారీగా పకడ్బందీగా ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని సూచించారు.వార్డు లో ఉండవలసిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే జాబితాను మళ్లీ యధావిధిగా వార్డు వారిగా సరి చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాయ్యుం,మండల పంచాయతీ అధికారి సుష్మ, మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని

# సందర్శించిన విద్యార్థులు

**మెట్ పల్లి, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :**



మెట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళా శాల ఒకేషనల్ విభాగం ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్సు విద్యార్థులు ఆన్ జాబ్ ట్రైనింగ్ లో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయాన్ని విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎన్. శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి విద్యార్థులకు కార్యాలయంలో ఉన్నటువంటి వివిధ విభాగాల పనితీరును గురించి వివరించారు. డిప్యూటీ తహసిల్దార్ రాజ్ మొహమ్మద్ , బి సెక్షన్ అధికారి లక్ష్మీ ప్రసన్న, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఉమేష్ వివిధ రికార్డుల నిర్వహణ తీరును విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెవెన్యూ విభాగం కార్యాలయ నిర్వహణకు సంబంధించి విద్యార్థులకు స్వయంగా అవగాహన కల్పించిన తహసిల్దార్, సిబ్బందికి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జమున,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి అటవీ సంపదను కాపాడుకోవాలి



**మల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** ప్రకృతి ఆటవీ సంపదను కాపాడుకోవాలని డిప్యూటీ రేంజ్ అధికారి పద్మ సూచించారు. శుక్రవారం మండలంలోని వేంపల్లి గ్రామశివారులో లింగాలరేవు పుణ్యక్షేత్ర ప్రాంతాలను పరిశీలించారు. రైతులు పర్యాటకులు అటవీ ప్రాంతాల్లో నిప్పును పెట్టడం వల్ల జీవ మనుగడకు ముప్పు వాటిల్లు తుందని, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల గంగపుత్ర సంఘ అధ్యక్షుడు రొడ్డ రాజు, బీట్ అధికారి ఎండి.ఇలియస్ అటవీ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## నిత్యవసరాల అందజేత



**మెట్ పల్లి, డిసెంబర్ 6(నినాదం న్యూస్) :** మెట్ పల్లి పట్టణంలోని రేగుంట ఏరియాలో తెడ్డు ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వీరిది నిరుపేద కుటుంబమని విషయం తెలుసుకున్న ట్రస్ట్ వారు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. శుక్రవారం వారికి కావలసిన నిత్యావసర వస్తువులు, బియ్యం సంచి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు సురిగి శ్రీనివాస్, తోట శివకుమార్, సంతోష్ రెడ్డి, సన్నీ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ ఏర్పాటుకు వినతి



**ధర్మపురి, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** ధర్మపురి మండలంలోని దోనూర్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యుత్ ఎస్ఈ సాలియా నాయక్ కు శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సంగ నర్సింహులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుతో చుట్టు పక్కన గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిలి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



**మెట్ పల్లి, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** మెట్ పల్లి మండలం లోని వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుల సరబాయి జగ్గసాగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఇటీవలే అనా రోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం అందించారు.మరణించిన వారి ఇరుకుటుంబాలు నిరుపెద కుటుంబాలని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు వారిని పరామర్శించి నిత్యావసర వస్తువులను అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, శోభన్ రెడ్డి,సునీల్ పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల బానిసత్వ సంకెళ్లను తెంచిన యోధుడు అంబేద్కర్

## -సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్....
## -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ డిసెంబర్ 6( నినాదం న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని , అణగారిన వర్గాల బానిస సంకళ్లను తెంచిన యోధుడు , సమ సమాజ నిర్మాణ దర్శనికుడు అంబేద్కర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం అంబేద్కర్ దేశానికి గొప్పనైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. . దేశ పాలనకు అంబేద్కర్ రాజ్యాంగమే బాటలు వేసిందన్నారు.వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు బిజెపి ఎంతో కృషి చేసిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆ దిశగా విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను , స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జాన పట్ల స్వామి, దండు కొమరయ్య, రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థిని అదృశ్యం

## -నిజామాబాద్‌లో ఆచూకీ లభ్యం...
## -24 గంటల్లో కేసును చేధించిన పోలీసులు.



**మెట్ పల్లి, డిసెంబర్ 6 ( నినాదం న్యూస్):** మెట్ పల్లి పట్టణంలోని విజ్ఞమ్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేట గ్రామానికి చెందిన విద్యార్థిని చింతల అక్షర గురువారం మధ్యాహ్నం పాఠశాల నుండి బయటకు వెళ్లి అదృశ్యమైంది. దీంతో పాఠశాల నిర్వహకులు కుటుంబసభ్యులకు ఈ విషయాన్ని తెలిపారు. శుక్రవారం విద్యార్థిని తల్లిదండ్రులు మెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కేవలం 24 గంటల్లోగా కేసు చేధించి, విద్యార్థిని అక్షర నిజామాబాద్లో ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థిని క్షేమంగా ఉండడంతో విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఉపిరిపీల్చుకున్నారు.

# రెండిళ్లలో చోరీ



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 6 ( నినాదం న్యూస్):** ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో రెండిళ్లలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన సుదవేని సుమలత, జరుపుల కిష్టయ్యలు వారికి ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తలుపుల తాళాలు పగులగొట్టగా చోరికి పాల్పడినట్లు. ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. సుమలత ఇంట్లో 10 గ్రాముల బంగారు ఆభరణాలు, కిష్టయ్య ఇంట్లో రూ.5వేలు చోరికి గురయ్యాయని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న చైర్పర్సన్



**జగిత్యాల, డిసెంబర్ 6( నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని 12వ వార్డులో గల దాసాంజనేయస్వామి ఆలయంలో విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి శుక్రవారం జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు చైర్పర్సన్ కు తీర్థ ప్రసాదాలు అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనందరావు, రమేష్ రావు, రమణరావు, ప్రవీణ్ రావు, క్రాంతి, రాజేశ్, కోటేశ్వర్రావు, ప్రకాష్ రావు, విద్యాసా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యేపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**జగిత్యాల, డిసెంబర్ 6( నినాదం న్యూస్):** వెలమ సామాజికవర్గాన్ని అసభ్యపదజాలంతో దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపం నుండి ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చర్యలు తీసుకోవాలని సీఐ వేణుగోపాల్కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు, కార్యదర్శి దన్నపనేని వేణుగోపాలరావు. మాజీ అధ్యక్షుడు పురుషోత్తంరావు, కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలి



**మెట్ పల్లి, డిసెంబర్ 6( నినాదం న్యూస్):** యూత్ కాంగ్రెస్ను మరింతా బలోపేతం చేయాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శుక్రవారం మెట్పల్లి పట్టణంలో ఇటీవలే యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులైన జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు స్వామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, పుప్పాల రాజ శేఖర్లను అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సుజీత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్పార్టీ మరింత బలోపేతం చేయడానికి కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్, నాయకులు వాకిటి సత్యం రెడ్డి, రాజారెడ్డి, దీపక్లోజ్, అందే మారుతి, అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇన్ స్పైర్ మనక్



**జగిత్యాల, డిసెంబర్ 6 ( నినాదం న్యూస్):** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇన్స్పైర్ మనక్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25 ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు చేసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, డిఈవో కె. రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, అధికారులు భీమయ్య, గాయత్రి, జమున, రాజమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్




**జగిత్యాల, డిసెంబర్ 6 ( నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఈవిఎం, వివిప్యాట్ గోదాంను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్. లత, ఆర్డివో మధుసూదన్, తహసీల్దార్ రామ్మోహన్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ప్రసాదం అందజేత

**మల్యాల, డిసెంబర్ 6 ( నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా టిఎన్జివో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మిర్యాల నాగేందర్రెడ్డి, కార్యదర్శి వి.అమరేందర్ రెడ్డిలను శుక్రవారం రాష్ట్ర టీఎన్జీవో కార్యవర్గసభ్యులు, కొండగట్టు ఆలయ పర్యవేక్షకులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని కొండగట్టు ఆంజనేయస్వామి శేషవస్త్రంతో సన్మానించి ప్రసాదాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రగతి నగర్‌లో జరిగే కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడో మహాసభల సందర్భంగా షాపూర్ నగర్ శుభం హోటల్ లేబర్ అడ్డ వద్ద పార్టీ జెండాను సిపిఎం సూరారం డివిజన్ కార్యదర్శి పసుల అంజయ్య అధ్యక్షతన మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ శనివారం నుండి ప్రగతి నగర్ లో జరిగే పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఉదయం ప్రారంభ సభ ప్రగతి నగర్ లో పుచ్చలపల్లి లీల సుందరయ్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రారంభ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, డిజి నరసింహారావు, పాలడుగు, భాస్కర్ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి, సత్యం, బాచుపల్లి మండల కార్యదర్శి నిజాంపేట్ కార్పొరేటర్ వెంకట్రామయ్య పాల్గొంటున్నారని లక్ష్మణ్ తెలిపారు. ఇప్పటికే పార్టీ జిల్లా మహాసభలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ మహాసభల ప్రారంభ సభకు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని రంగాల కార్మికులు, మేధావులు, ఉద్యోగులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సూరారం డివిజన్ పరిధిలో ఉన్న బస్తీలలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని స్థానికులతో కలిసి ఆందోళనలు చేసి సాధించడం జరిగిందని, మండల పరిధిలో పేదల, కార్మికుల పక్షాన నికరంగా నిలబడి వారి సమస్యల పరిష్కారం లో భాగస్వామ్యం అవుతున్నామని వాపోయారు. పేదలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన రెండు పడక గదుల ఇల్లు ఇవ్వాలని, అర్హులైన వృద్ధులకు, వితంతువులకు వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని చాలా సందర్భాల్లో ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు నిరసనలు తెలిపామన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, ప్రజా ప్రతినిధులను, అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశామన్నారు. రాష్ట్రవ్యాప్త రంగాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ, హమాలి, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్లు, స్కాలర్షిప్లు అందించాలని కోరారు. ప్రమాదవశాత్తు, అనారోగ్యం, చేతకాక మరణిస్తే కనీసం 10 లక్షల రూపాయలు సంక్షేమ బోర్డు నుంచి చెల్లించాలని, అసంఘటిత రంగం ఆటో, భవన నిర్మాణ రంగా కార్మికులకు ప్రభుత్వ స్థలాలలో అడ్డాలు నిర్మించి కనీస సౌకర్యాలు మంచినీళ్లు మరుగుదొడ్లు, కూర్చోవడానికి రేకుల షెడ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళనలు నిర్వహించామని లక్ష్మణ్ తెలిపారు. కరోనా కాలంలో పార్టీ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిందని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ సెంటర్ షాపూర్ నగర్ ఆఫీస్ లో నిర్వహించడం జరిగిందని, పార్టీ ఆధ్వర్యంలో పేదల కార్మికుల సమస్యలే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బి సత్యం, ఈ దేవదానం, పసుల అంజయ్య, పార్టీ నాయకులు కే శీను, ఏసు, మల్లారెడ్డి, యాదవ రెడ్డి, సాయి, వీరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలి

## - మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి

**చేవెళ్ల డిసెంబర్ 06(నినాదం న్యూస్):** నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకొని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి సూచించారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన సందర్భంగ్గా, శుక్రవారం చేవెళ్ళ నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా పిలిచారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎన్నికైన అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్షులు - మోత్కుపల్లి మహిపాల్ యాదవ్ జిల్లా జనరల్ సెక్రటరీ - కౌకుంట్ల రాజేందర్ గౌడ్ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎన్నికైన చేవెళ్ళ - కార్తీక్ రెడ్డి నవాబ్ పేట - శేఖర్ శంకర్ పల్లీ - ప్రశాంత్ రెడ్డి మొయినాబాద్ - విఘ్నేష్ రెడ్డి షాబాద్ - సురేందర్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన నియోజవర్గం అధ్యక్షులు మండల అధ్యక్షులు, నియోజకవర్గాలతో పాటు జిల్లాలో కూడా వాటి బలోపితానికి అందరినీ కలుపుకొని సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ళ మండల వర్కింగ్





ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి గణపురం ప్రసాద్ గచేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడల బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**అల్వాల్, నవంబర్,6 (నినాదం న్యూస్) :** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి నల్ల బలవంత రెడ్డి, కృష్ణ గౌడ్,,సి ఎల్ యాదగిరి, రాజయ్య, సూర్య కిరణ్ ,ఉదయ్ కుమార్, భాస్కర్, మహిళా నాయకులు పాల్గొన్నారు

# దేశం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



**చేవెళ్ల డిసెంబర్ 06 (నినాదం న్యూస్) :** ప్రపంచం గర్వించదగిన గొప్ప మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండు యాదవ్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### - నివాళులర్పించిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్



**చేవెళ్ల డిసెంబర్ 06 (నినాదం న్యూస్) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ యాదవ్ స్మరించుకున్నారు. చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామం లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని ఆయన తెలిపారు. ఆయన చూపిన దారిలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్లు గ్రామ యువకులు పాల్గొన్నారు.

### క్యాప్సికంలో ఇన్ని లాభాలు ఉన్నాయా..

# తెలిస్తే నమ్మలేరు..!



మార్కెట్ లో మనకు మూడు రకాలకు చెందిన క్యాప్సికం లభిస్తాయి. ఆకుపచ్చ, పసుపు రంగు, ఎరుపు రంగులో ఉండే క్యాప్సికమ్ మనకు లభిస్తుంది. అయితే పసుపు, ఎరుగు రంగు క్యాప్సికం ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక చాలా మంది కేవలం ఆకుపచ్చ రంగు క్యాప్సికమ్‌ను మాత్రమే తింటుంటారు. అయితే క్యాప్సికంను చాలా మంది కేవలం బిర్యానీ వంటకాలు లేదా మసాలా వంటకాల్లో మాత్రమే వేస్తుంటారు. కానీ దీన్ని రోజూ తినవచ్చు. క్యాప్సికమ్‌ను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు క్యాప్సికమ్‌లో ఉంటాయి. క్యాప్సికంను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

**బరువు తగ్గేందుకు..**

100 గ్రాముల ఆకుపచ్చ క్యాప్సికం ద్వారా మనకు సుమారుగా 20 క్యాలరీ శక్తి మాత్రమే లభిస్తుంది. కనుక అధిక బరువు తగ్గాలనుకునే వారికి క్యాప్సికం మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. దీన్ని తినడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా క్యాలరీలు ఎక్కువగా చేరవు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. క్యాప్సికంను తింటే మనకు ప్రోటీన్లు 0.86 గ్రాములు, కొవ్వులు 0.17 గ్రాములు, ఫైబర్ 1.7 గ్రాములు లభిస్తాయి. అలాగే వీటిని తినడం వల్ల క్యాల్షియం, ఐరన్, మెగ్నిషియం, పొటాషియం, విటమిన్లు సి, ఎ, ఇ లభిస్తాయి. ఇలా ఎన్నో రకాల పోషకాలకు ఇవి నెలవు కనుక క్యాప్సికంను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

**విటమిన్ సి..**

క్యాప్సికంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. 100 గ్రాముల క్యాప్సికంను తింటే సుమారుగా 80.4 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా బయట పడవచ్చు. అలాగే చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. చలికాలంలో చర్మం పగిలే సమస్య ఉన్నవారు క్యాప్సికమ్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. దీని వల్ల చర్మం పొడిబారదు. తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. కాంతివంతంగా కనిపిస్తుంది.

**విటమిన్ ఎ..**

ఆకుపచ్చ క్యాప్సికంను తినడం వల్ల విటమిన్ ఎ సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. రేచీకటి సమస్య ఉన్నవారు క్యాప్సికమ్‌ను తరచూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఇక వీటిలో ఉండే విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇలా క్యాప్సికంను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని రోజూ నేరుగా తినవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# విశ్వ మానవుడు విజ్ఞాన మూర్తి.. బాబాసాహెబ్ అంబేద్కర్

- దేవుని ఎర్రవల్లి
- గ్రామంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**చేవెళ్ల డిసెంబర్ 06( నినాదం న్యూస్):** నవభారత వైతాళికుడు విశ్వ మానవుడు విజ్ఞాన మూర్తి ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శివయ్య అన్నారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక ఆర్థిక విద్యా రంగాలలో సమన్యాయం కోసం నవభారత నిర్మాణం కోసం చేసిన కృషి ఎంతో కఠోరమైనదని ఆయన సేవలు వెలకట్టలేవని అన్నారు.భారత ఆర్థిక వ్యవస్థలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని రిజర్వు బ్యాంక్ ఏర్పాటులో ఆయన పాత్రఉందని అన్నారు. దేశ స్థిరమైన ఆర్థిక వ్యవస్థకు గట్టి పునాదులు వేశారని పేర్కొన్నారు. భారతదేశంలో కుల వ్యవస్థపై అలుపెరుకొని పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల జీవితాల్లో అక్షర దివిటి అని సూచించారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడిన బహుముఖ ప్రజ్ఞశాలి అని ప్రశంసించారు.ఆయన జీవితం దేదానికే ఆదర్శం అని, ఆయన చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా సామ మాణిక్యరెడ్డి, మాజీ సర్పంచ్ కంకంటి శ్యామలయ్య,సామ విటల్ రెడ్డి, కరికె శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ, సాకల్ పాండు, శ్రీనివాస్, మాసన్న గారి సుధాకర్ రెడ్డి, కరికె మల్లేష్ ,ఎదిరే రమేష్, ఎదురే రాములు, మంగలి నరసింహులు,కరికె సత్యం,ఎదిరే మల్లేష్, రాజు,ఎదిరే మాణిక్యం, రామకృష్ణ, కృష్ణారెడ్డి, మాణిక్యం, బేగరి కిష్టయ్య,మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

### రోజూ కేవలం 5 పుట్టగొడుగులను తింటే చాలు..

# ఎన్నో లాభాలను పొందవచ్చు..!



ఒకప్పుడంటే పుట్టగొడుగులు కేవలం వర్షాకాలం సీజన్‌లోనే లభించేవి. కానీ ఇప్పుడు మనం వాటిని ఎప్పుడు కావాలంటే అప్పుడు కొని తెచ్చి వండుకోవచ్చు. ఈ క్రమంలోనే పుట్టగొడుగులు అందించే ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమనే చెప్పాలి. వీటిల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఒక అధ్యయనం ప్రకారం పుట్టగొడుగులను తినడం వల్ల అనేక రకాల వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ మేరకు అమెరికాలోని పెన్ స్టేట్ సెంటర్ ఫర్ ప్లాంట్ అండ్ మష్రూమ్ ప్రొడక్ట్స్ సైంటిస్టులు అధ్యయనం చేసి చెప్పారు. కనీసం 5 పుట్టగొడుగులను తిన్నా చాలు, ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని అంటున్నారు.

**తీవ్రమైన వ్యాధులు రావు..**

పుట్టగొడుగులను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. ముఖ్యంగా వీటిల్లో రెండు రకాల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అవి.. ఎర్గోథియోనియెన్, గ్లూటా థియోన్. అందువల్ల పుట్టగొడుగులను తింటే తీవ్రమైన వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఫుడ్ కెమిస్ట్రీ అనే జర్నల్‌లోనూ ఓ అధ్యయనాన్ని ప్రచురించారు. రోజుకు 5 పుట్టగొడుగులను ఏదో ఒక రకంగా తింటే చాలని, దీంతో అద్భుతమైన లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. పుట్ట గొడుగులను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే మంచిదట. ఉదయం కోడిగుడ్డు ఆమ్లెట్ లేదా ఉప్మాలో కలిపి వీటిని తింటే మంచిదని సైంటిస్టులు చెబుతున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

ఇక మధ్యాహ్నం లేదా రాత్రి డిన్నర్ సమయంలోనూ పుట్ట గొడుగులను తినవచ్చు. వీటిని కూరగా చేసి తీసుకోవచ్చు. పుట్టగొడుగులను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అవుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా రక్షించుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. పుట్టగొడుగులను తినడం వల్ల బి కాంప్లెక్స్ విటమిన్లు అనేకం లభిస్తాయి. అలాగే వీటిల్లో విటమిన్ డి కూడా ఉంటుంది. దీంతోపాటు పొటాషియం కూడా వీటిల్లో సమృద్ధిగా ఉంటుంది. ఇది గుండెను, మెదడును, ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక పుట్ట గొడుగులను తరచూ తింటుండాలి.

**విటమిన్ డి, బి12..**

పుట్టగొడుగుల్లో బీటా గ్లూకాన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. వీటిని తినడం వల్ల విటమిన్ డి, విటమిన్ బి12 సమృద్ధిగా లభిస్తాయి. విటమిన్ డి మనం తినే ఆహారంలో ఉండే క్యాల్షియాన్ని శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో ఎముకలు బలంగా మారుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే విటమిన్ బి12 వల్ల నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. నరాల బలహీనత తగ్గుతుంది. ముఖ్యంగా మెడ, భుజాల నొప్పి ఉన్నవారు పుట్టగొడుగులను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పుట్టగొడుగులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## జామకాయను తింటే శరీరంలో జరిగే మార్పులు ఇవే..!

జామకాయలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. అయితే జామకాయలు ఇప్పుడు మనకు ఏడాది పొడవునా లభిస్తున్నాయి. కానీ సీజనల్‌గా లభించే లోకల్ జామ కాయలను తింటేనే మనకు ఎక్కువ ఫలితం ఉంటుంది. జామకాయలు లేదా పండ్లలో క్యాలరీలు తక్కువగా, పోషకాలు అధికంగా ఉంటాయి. జామకాయల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. జామకాయను కనీసం రోజుకు ఒకటి అయినా తినాలి. ముఖ్యంగా ఈ సీజన్‌లో జామకాయలను తినడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. జామకాయలను కచ్చితంగా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో చెప్పలేనన్ని లాభాలను పొందవచ్చు.

**విటమిన్ సి..**

జామకాయల్లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ జామకాయను తింటే మనకు సుమారుగా 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా



మారుస్తుంది. కామన్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణను అందిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం అందిస్తుంది. జామకాయలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా లైకోపీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని కూడా దూరం చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కనుక జామకాయను రోజుకు ఒకటి కచ్చితంగా తినాలి.

**డయాబెటిస్..** డయాబెటిస్ ఉన్నవారికి జామకాయలు చేసే మేలు అంతా ఇంతా కదు. ఈ కాయలు తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. పైగా ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. కనుక ఈ కాయలను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు జామకాయలను తమ ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. జామకాయల్లో కాపర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల మన శరీరం హార్మోన్లను సరిగ్గా ఉత్పత్తి చేసేలా చేస్తుంది. దీంతో థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడుతుంది. థైరాయిడ్ ఉన్నవారు జామకాయలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. థైరాయిడ్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో వచ్చే సమస్యలు కూడా తగ్గుతాయి.

# ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం



**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట,డిసెంబర్ 6(నినాదం):** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలో అధికారం లోకి వచ్చి తెలంగాణా ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు కాని(420) హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా నర్సంపేట నియోజకవర్గానికి, ప్రజలకు జరిగిన మోసాలపై, నర్సంపేట పట్టణం లోని సిటిజెన్ క్లబ్ లో ఈ నెల 7 న ఉదయం 10.390 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ బాధ్యులు,మాజీ ఎంపీపీ,జడ్పీటీసీ,లు ప్యాక్స్ ఛైర్మెన్లు, కౌన్సిలర్స్, పట్టణ , వార్డు అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్లు, గ్రామపార్టీఅధ్యక్షులు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలి

**- కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి**



**కోదాడ,డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ నియోజకవర్గం అధ్యక్షుడు పడిశాల రఘు అధ్యక్షతన కోదాడ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఉన్న, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వారు అన్నారు. ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కు అలాగే ప్రజల పక్షాన పత్రికల్లో స్వేచ్ఛగా ప్రశ్నించే హక్కును సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి గాంధీ, పూర్ణచంద్రరావు,గంధం వెంకట్, శ్రీకాంత్ నాగరాజు, గోపాలకృష్ణ, చీమ చంద్ర శేఖర్, సత్యరాజు, గోపి, సురేష్, కొలిచలం నరేష్ బుచ్చిరాములు, నజీరులు, శ్రీహరి, సైదులు, రవి, శ్రీకాంత్, శివ, పవన్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# చురుకుగా.. సిసి నిర్మాణం పనులు



**చింతపల్లి, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** మండలంలోని గొడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని విటి నగర్‌లో ఉన్న బస్టాండులో దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వ ర్యంలో చేపట్టిన సిసి నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి. హైదరాబాదు నుంచి దేవరకొండకు వెళ్లే ప్రయాణికులు మార్గ మధ్యలో ఉన్న వీటి నగర్ బస్టాండ్ లోకి బస్సులు వెళ్లే క్రమంలో గుంతల మయంగా ఉన్న బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లే సమయంలో ఎంతో ఇబ్బందులకు గురయ్యేవారు. అంతేకాకుండా వర్షాకాలంలో గుంతల మయంగా ఉన్న బస్టాండ్ ప్రాంతంలో నీరు చేరి ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉండేది. బస్టాండ్ ప్రాంతంలోని గుంతలలో నీరు చేరి దోమలకు, ఈగలకు, పందులకు ఆలవాలంగా ఉండేది. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను గమనించి, డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బస్టాండ్ ప్రాంతంలో సి సి నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. బస్టాండు ఆవరణలో సి సి నిర్మాణ పనులు చురుకుగా సాగడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాత కక్షలతో వ్యక్తి పై హత్యాయత్నం

## ఇనుప రాడ్లతో దాడి

**- పరిస్థితి విషమం**



**గరిడేపల్లి,డిసెంబర్ 06(నినాదం న్యూస్):**

పాత కక్షలతో వ్యక్తి పై ఇనుప రాడ్లతో దాడి చేసి హత్యాయత్నం చేసిన సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని తాళ్ళ మల్కాపురం గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతు గురవయ్య (38) పొలం వద్ద పని ముగించుకొని ఇంటికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన శ్రవణ్, బ్రహ్మతేజ, అంజయ్య, వినోద్,వెంకటేశ్వర్లు,సత్యనారాయణ లు రేగుల గడ్డ తండ వద్ద కాపు కాసి ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేయడంతో వ్యక్తి పరిస్థితి విషమించింది. ఇది గమనించిన స్థానికులు హుజూర్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆనంతు గురవయ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా ఇద్దరు పిల్లలు కలరు. గురవయ్య భార్య గీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలిగంటి నరేష్ తెలిపారు.

# గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా కడారు వెంకటేశ్వర్లు సండ్ర శివ ఎన్నిక

**గరిడేపల్లి,డిసెంబర్ 06 (నినాదం న్యూస్):**

మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కడారు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా సండ్ర శివ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధి పత్రికలని ప్రభు త్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకం అన్నారు. పత్రికలో పనిచేసే జర్నలిస్టులకు,పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని,ఏ రాజకీయ నేతలకు,అధికారికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రి కేయులపై ఉందని ప్రజలకు బలం పత్రికలు అని అన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ మరింత ముందుకు వెళ్తామన్నారు. పత్రికలు లేకుండా నేటి సమాజంలో ప్రజల మనుగడ అసాధ్యమని జర్నలిస్ట్ హక్కుల పోరాటంతో పాటుగా ప్రజల సమస్యల పరిష్కారానికి గణనీయమైన కృషి చేస్తు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా మా ప్రెస్ క్లబ్ నిలుస్తుందన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పాటుపడటమే కాకుండ మండలంలో పనిచేస్తున్న విలేకరులందరి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకెళ్తూ ప్రభుత్వం విడుదల చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కొరకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**గరిడేపల్లి,డిసెంబర్ 06(నినాదం న్యూస్):**
విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో జరిగింది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన కర్నే వీరారెడ్డి (45) తన పొలం వద్ద తూములో రాయిపడడంతో ఇనుప పైపుతో రాయిని తీసే క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కలరు.

# వచ్చే ఏడాది భారత పారాసెటమాల్

**- సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ కలయిసెల్వి వెల్లడి**

**హైదరాబాద్, డిసెంబర్ 06(నినాదం న్యూస్):**



వచ్చే ఏడాది మేడ్ ఇన్ ఇండియా పారాసెటమాల్ అందుబాటులోకి రానుందని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండిస్ట్రీయల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్ కలైసెల్వి తెలిపారు. దీంతో చైనా లాంటి పారిశ్రామిక ఆవిష్కరణలపై ఆధారపడటం తగ్గనుందన్నారు. సిఎస్ఐఆర్ తొలి మహిళ డైరెక్టర్ జనరల్ అయినా కలైసెల్వి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భారతదేశ పారిశ్రామిక ఆవిష్కరణలను పెంచడానికి తమ పరిశోధనా సంస్థ చేస్తున్న ప్రయత్నాల గురించి వెల్లడించారు. గడిచిన మూడు, నాలుగేళ్లలో ఎన్నో ఆవిష్కరణలు చేశామన్నారు. తాము స్వదేశీ హైడ్రోజన్ సిలిండర్ టైప్-4 పారాసెటమాల్‌ను అభివృద్ధి చేశామన్నారు. ఇతర ఆవిష్కరణలలో హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ, హన్సా-3 టూ-సీటర్ లైట్ ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ వంటి ఏరోస్పేస్ టెక్నాలజీ, సివిడి ఫార్మింగ్ టెక్నాలజీ, రోడ్డు నిర్మాణంలో స్టీల్ స్లడ్జ్ నిర్వహణ తదితర వినూత్న కల్పనలు చేపట్టామన్నారు. 'భారత్ ఇప్పటి వరకు వివిధ దేశాల నుంచి పారాసిటమాల్ పదార్థాలను దిగుమతి చేసుకుంటుంది. వచ్చే ఏడాది నాటికి భారతదేశం తన స్వంత పారాసెటమాల్‌ను తయారు చేయనుంది. సిఎస్ఐఆర్ ప్రభావవంతమైన, చౌకైనా కొత్త సాంకేతికతతో దీన్ని ఆవిష్కరిస్తుంది. భారత్‌ను ఔషధ రంగంలో మరింత స్వావలంబనగా మార్చడానికి సిఎస్ఐఆర్ టెక్నాలజీతో కర్నాటకకు చెందిన సత్య దీప్త ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ దేశీయ నూతన పారాసెటమాల్, ఇతర టాబ్లెట్లను తయారు చేయనుంది." అని కలైసెల్వి తెలిపారు. పరిశ్రమల తలుపు తట్టడం నుండి పరిశ్రమలే తమ అవసరాలు, ఆవిష్కరణల కోసం సిఎస్ఐఆర్‌ను ఆశ్రయించేలా తమ విధానం మారిందన్నారు. ప్రపంచ సరఫరా చెయిన్‌లో తమ ఉత్పత్తి వ్యవస్థలను మార్చడానికి ఎనిమిది భిన్న ప్రాంతాలను గుర్తించామన్నారు. పరిశ్రమల అవసరాలు, ఉత్పత్తి నమూనాలు, సంస్కృతి, శైలి, యంత్రాంగాన్ని అర్థం చేసుకోవడానికి సిఎస్ఐఆర్ బృందాలు క్రమం తప్పకుండా పరిశ్రమలకు అందుబాటులో ఉంటూ సాయం చేస్తున్నాయన్నారు. ఆగ్రోకెమికల్స్, ఫార్మాస్యూటికల్స్, ఆటోమోటివ్, మైనింగ్, లీజర్ ఇండిస్ట్రీలలో రిడ్యూసింగ్ ఏజెంట్‌గా ఉపయోగించడానికి ఐరోపా దేశాల నుండి భారతదేశం ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న హైడ్రాజైన్ హైడ్రెట్ (హెచ్‌హెచ్) అనే రసాయనాన్ని తయారు చేయడానికి సిఎస్ఐఆర్ స్వదేశీ ప్రక్రియను అభివృద్ధి చేసిందన్నారు. దీన్ని భారత్ స్వయంగా తయారు చేసుకోవడంతో ఆ దిగుమతులు 60 శాతం తగ్గాయన్నారు. రోడ్ల తయారీలో స్టీల్ స్లగ్‌లను నిర్వహించడం మరో కీలక ఆవిష్కరణ అని పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధారిత గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చేందుకు దేశంలోని అన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థలు ఉదాహరణగా నిలుస్తాయని సిఎస్ఐఆర్ తన గౌహతి డిక్లరేషన్‌లో తెలిపింది. దేశీయ తయారీ రంగాన్ని మార్చేందుకు, విస్తరించేందుకు సంస్థలు తమ కార్యకలాపాలను మరింత మెరుగు పర్చుకోవడం ద్వారా ప్రపంచ సరఫరా చెయిన్‌లో భారత్ స్థానం మెరుగుపడనుందని పేర్కొంది.

# బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**చౌటుప్పల్,డిసెంబరు 6(నినాదంన్యూస్):**
బీజేపీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. లింగోజిగూడెంలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు దోహద పడిందని దీనివల్ల దేశ ప్రజలందరి సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, పాలకుర్ల జంగయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, కైరంకొండ అశోక్, శ్రీశ్కెలం, బోయ సంజీవ, కడారి ఐలయ్య, లగ్గొని పాండు గౌడ్, పబ్బు వంశి గౌడ్, ఉదరి రంగయ్య, పర్ని శ్రీనివాసరెడ్డి, ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు లింగస్వామి, బాతరాజు శంకర్, పర్ని అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# గోటితో పోయేదానికి గొడ్డలి

**హైదరాబాద్, డిసెంబర్ 06(నినాదం న్యూస్):**
దీపావళి గ్రామంలో ఉన్నోడు, సరైనోడు, పెద్దోడు, చిన్నోడు అనే నలుగురు స్నేహితులు ఉండేవారు. ఆ నలుగురిలో ఉన్నోడి మెడమీద పులిపిరి కాయ పుట్టింది. అది చూసిన చిన్నోడు 'అలాంటిది నాకూ పుట్టింది. మా నాన్న తలవెంట్రుకతో తీసేసాడు' అని చెప్పి ఒక తలవెంట్రుక తీసి కాయ చుట్టూ గట్టిగా ముడి వేశాడు. నొప్పి భరించలేక గోల గోల చేశాడు ఉన్నోడు. మర్నాటికి పెద్ద పుండు అయిపోయింది. కొడుకుని వైద్యునికి చూపించింది తల్లి. 'ముందుగా నా దగ్గరికి వచ్చి ఉంటే ఒక్క మాత్రతో పులిపిరి కాయ రాలిపోయేది. సొంత వైద్యం చేసారు. ఇది పెద్ద పుండు అయ్యింది. పది రోజులు మందులు వాడాలి. గోటితో పోయేదానికి గొడ్డలి దాకా తెచ్చుకోవడమంటే ఇదే' అని మందులు రాసి ఇచ్చాడు వైద్యుడు. ఇంటికి వచ్చాక జరిగినదంతా స్నేహితులకు చెప్పాడు ఉన్నోడు. 'ఒరే! పులిపిరి కాయకు గొడ్డలికి సంబంధం ఏంటిరా?' అని సందేహం వ్యక్తం చేశాడు సరైనోడు. 'డాక్టర్ కంటే నీకు తెలుసా? ఏదో ఉండే ఉంటుంది' అన్నాడు పెద్దోడు. వీళ్ళ మాటలు విన్న ఉన్నోడి తల్లి 'నేను చెప్తాను రండి' అని వాళ్ళను పెరట్లోకి తీసుకువెళ్ళి లేతగా ఉన్న చిన్న మొక్కను గోటితో చిక్కింది. లేత మొక్క కాబట్టి విరిగిపోయింది. అదే చెట్టు అయితే గోటితో చిక్కలేము గొడ్డలితోనే నరకాలి' అని ఆ పక్కనే ఉన్న పెద్ద చెట్టుని చూపించింది. 'ఈ చెట్టు వల్ల ఎలాంటి ఉపయోగం లేదు. చిన్న మొక్కగా ఉన్నప్పుడే గోటితో చిదిమేయవలసింది. అప్పుడు పట్టించుకోలేదు, ఇప్పుడు పెద్దవృక్షమైంది. రాలిన ఆకులతో పెరడంతా చెత్తగా ఉంటోంది. దీనిని ఇప్పుడు గొడ్డలితో నరికించాలి. ఇలాంటప్పుడే గోటితో పోయేదానికి గొడ్డలిదాకా తెచ్చావు' అంటారు' అని చెప్పింది తల్లి. జరిగిన తప్పును తెలుసుకున్నారు పిల్లలు. సులువుగా పరిష్కారమయ్యే సమస్యని జటిలం చేసుకునే సందర్భంలో 'గోటితో పోయేదానికి గొడ్డలి దాకా తెచ్చుకోవడం' అనే నానుడి అలా వాడుకలోకి వచ్చింది.



# చలి కాలం కొబ్బరినీళ్లు

**హైదరాబాద్, డిసెంబర్ 06(నినాదం న్యూస్):**



సాధారణంగా కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మంచిదని అందరికీ తెలుసు. పోషకాలు సమృద్ధిగా ఉన్న ఈ నీళ్లు తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. కొబ్బరి నీళ్లలో ఎలక్ట్రోలైట్స్, హైడ్రేషన్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అయితే.. చలికాలంలో కొబ్బరినీళ్లు తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని కొందరు అనుకుంటారు. కానీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కొబ్బరి నీటి ప్రయోజనాలు : చలికాలంలో కొబ్బరి నీళ్ల తక్కువగా తాగుతుంటారు. అయితే చలికాలంలో కూడా శరీరానికి హైడ్రేషన్ అందించడానికి కొబ్బరి నీరు చాలా ఉపయోగపడుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అంతేకాకుండా.. చలికాలంలో వచ్చే చర్మం పగుళ్లు, జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరం చేస్తుంది.

జీర్ణక్రియకు మంచిది : కొబ్బరి నీళ్లతో అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. కొబ్బరి నీరు జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఎసిడిటీ, కడుపునొప్పి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తుంది. చలికాలంలో కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు అదుపులో ఉంటాయి.

శరీరాన్ని శుద్ధి చేస్తుంది : కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం, ఎంజైమ్‌లు శరీరంలోని విష పదార్థాలను తొలగించి శరీరాన్ని శుద్ధి చేస్తాయి. అయితే, చలికాలంలో చాలా మంది పొడి, గరుకుగా ఉండే చర్మ సమస్యను ఎదుర్కొంటారు. కొబ్బరి నీరు తాగడం వల్ల ఈ సమస్య నుండి దూరంకావచ్చు.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది : చలికాలంలో కొబ్బరినీళ్లు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమవుతాయి. చలికాలంలో కొబ్బరినీళ్లు తాగడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# అతిమధురం... ఆరోగ్యానికి వరం!

అతిమధురంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్యులు అంటున్నారు. ముఖ్యంగా, చలికాలంలో వేధించే ఎన్నో సమస్యలకు.. ఈ ఔషధంతో చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు. ఆయుర్వేదంలో చాలా ప్రాధాన్యం కలిగిన అతిమధురం ప్రయోజనాలు, దానిని ఎలా వాడాలో వివరిస్తున్నారు. ఆయుర్వేదంలో ఎక్కువ ఔషధ గుణాలు కలిగిన మూలికగా 'అతిమధురం' గుర్తింపు పొందింది. శ్వాసకోశ ఇబ్బందులు తగ్గించడంలో ఇది ముందుంటుంది. ఇందులో యాంటి ఆక్సిడెంట్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి మైక్రోబియల్ గుణాలు అధికం. ఇవి శీతాకాలంలో వేధించే దగ్గు, జలుబు, గొంతు నొప్పి, ఊపిరితిత్తుల సమస్యలు, చర్మ సంబంధ ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి. శ్వాసకోశ ఇబ్బందుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడంలోనూ అతిమధురం వేర్లు సాయపడతాయి. ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల రిస్కును తగ్గిస్తాయి. ఇక జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు నోటి ఆరోగ్యానికీ అతిమధురం భరోసా ఇస్తుంది. నోట్లో క్రిములను తొలగించడంతోపాటు దుర్వాసననూ దూరం చేస్తుంది. అతిమధురాన్ని అనేక రకాలుగా తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ వేరును నేరుగానూ నమలవచ్చు. జలుబు, దగ్గు వేధిస్తుంటే.. అతిమధురం వేరు నమిలితే



తక్షణ ఉపశమనం లభిస్తుంది. అతిమధురం వేరు, అల్లంతో తయారు చేసిన 'టీ' తాగితే.. గొంతు నొప్పి తగ్గుతుంది. దాల్చిన చెక్క పొడి, మిరియాల పొడి, తులసి ఆకులు వేసి తయారుచేసిన అతిమధురం డికాక్షన్ తీసుకుంటే.. ఊపిరితిత్తుల సమస్యలు, గొంతు ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలు దూరమవుతాయి. అయితే, అతిమధురం ఏ మోతాదులో ఉపయోగించాలో వైద్యులను అడిగి తెలుసుకోవడం మంచిది.

# విధి నిర్వహణ సరేసరి... హక్కుల మాటేమిటి మరి

## కనీస హక్కులకు నోచుకోని పోలీసు వ్యవస్థ

1792లో డిసెంబర్ 7వ తేదీన భారత దేశంలో పోలీసు వ్యవస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశ పెట్టింది. 1857 తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం,17 ఆగస్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది. భారతదేశంలోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటము ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టము 1861 ఏర్పడింది. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్న సత్యం.. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ళు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బది ఏడు వసంతాలు దాటినా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, అధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోక పోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్ళుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయ ప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అను క్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పని దినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్ళి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్ళే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో, కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే



అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్ళను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో "ధర్మవీర కమిషన్" సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోక పోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. "సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరిరక్షణే ధ్యేయంగా", ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు "స్వీయ రక్షణే" నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు.

**"పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కృషి"...** గత తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కొంత కృషి చేసింది. తాజా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించగా, పోలీసు స్టేషన్లకు పెద్దమొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్ కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటా సుమోలు, 1600 ఇన్నోవాకార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలు తో పాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషను 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల 'హోంగార్డు'లకు జీతభత్యాలను కూడా పెంచింది.

పోలీసులకు, వారాంతరపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపై దృష్టి సారించ లేక పోయింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే పోలీస్ రిక్రూట్మెంట్ చేపట్టింది. ప్రధానంగా "మీ వెంటే మేమున్నాం" అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, "మీ సంక్షేమమే మాకు ముఖ్యం" అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా నూతన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

**రామ కిష్టయ్య సంగనభట్ల, 9440595494**

### కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా
# ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం

- సకల సౌకర్యాలు, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం
- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్



**కోదాడ(చిలుకూరు), డిసెంబర్ 6 నినాదం న్యూస్):** కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలను నిర్మిస్తున్నదని రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ,పొన్నం ప్రభాకర్ లు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం సీతారామపురంలో 300 కోట్ల రూపాయలతో చేపట్టే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ...ఇంగ్లిష్, తెలుగు మీడియంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్లో చదువుతోపాటు అన్ని వసతులు, ప్లే గ్రౌండ్స్ ఉంటాయని చెప్పారు.25 ఎకరాల విస్తీర్ణంలో చేపడుతున్న పాఠశాల నిర్మాణాన్ని 8 నెలల్లో పూర్తి చేస్తామన్నారు.గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు, రుచికరమైన, నాణ్యత గల భోజనం అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కలెక్టర్ తేజస్వి నంద లాల్ పవార్ పాల్గొన్నారు.

### సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను
# క్రమబద్ధీకరించాలి
### జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ




**గరిడేపల్లి,డిసెంబర్ 06(నినాదం న్యూస్):** సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పాఠశాల విద్యాశాఖలో సమగ్ర శిక్షా ఉద్యోగులను విలీనం,రెగ్యులరైజ్ చేయాలని అన్నారు.ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసే వరకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తామని ఈనెల 10 న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న నిరవాధిక సమ్మెకు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో %ంబం% రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, సీఆర్పీ జిల్లా అధ్యక్షుడు కాంపాటి శ్రీనివాస్,కేజీబీవీ ఎస్ఓ శైలజ, సీఆర్పీలు రామకృష్ణ,అశోక్,నాగేంద్ర మణి, ఎల్లయ్య, బాబు,కృష్ణారావు, మంగమ్మ, కోటయ్య పాల్గొన్నారు.

# కోదాడ బస్టాండ్‌ను పునర్ నిర్మిస్తాం...

- వారం రోజుల్లో హుజూర్నగర్ నుండి కోదాడ మీదుగా హైదరాబాదుకు ఏసీ బస్సులు
- కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**కోదాడ, డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న కోదాడ పట్టణంలోని బస్టాండ్‌ను పునర్నిర్మిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ ను స్థానిక ఎమ్మెల్యే పద్మావతితో కలిసి వారు పరిశీలించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తూ ముందుకు కొనసాగుతున్నామన్నారు. ఈ క్రమంలోనే జాతీయ రహదారికి అనుకుని ఉన్న కోదాడ పట్టణంలో ప్రజల సౌకర్యార్థం బస్టాండ్ ను కోట్ల రూపాయల నిధులతో వెచ్చించి పునర్ నిర్మిస్తామని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం బస్టాండ్ పరిధిలో 77 బస్సులు ప్రజలకు సేవలను అందిస్తున్నాయని, మరి కొన్ని బస్సులతో 100 వరకు పెంచి మరింత సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఆహ్వానాన్ని మన్నించి కోదాడ పట్టణ పర్యటనతో పాటు, బస్టాండ్ ను పరిశీలించేందుకు విచ్చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రజల సమక్షంలో ధన్యవాదాలు తెలిపారు. కోదాడ అభివృద్ధిలో భాగంగా ఏసీ బస్సులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పొన్నం ను కోరారు. పొన్నం ప్రభాకర్ కలగజేసుకుని తప్పనిసరిగా హుజూర్నగర్ నుండి కోదాడ మీదుగా హైదరాబాద్ వరకు ఏసీ బస్సులను మంజూరు చేస్తామని అన్నారు. కేవలం రెండు మూడు రోజులలో అసెంబ్లీ సమావేశాల ప్రారంభమవుతు న్నాయని ఆ సమావేశాలకు మంజూరు చేసిన ఎసి బస్సులలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అసెంబ్లీకి హాజరవుతారంటూ ఆయన పేర్కొన్నారు. మంత్రి ఉత్తం కలగజేసుకుని కోదాడ నుంచి హైదరాబాద్ మంత్రి కార్యాలయానికి వివిధ పనులను నిమిత్తం వచ్చే నాయకులు తప్పనిసరిగా ఏసీ బస్సులలో రావాలంటూ చలోక్తిగా మాట్లాడారు. అనంతరం బస్టాండ్ లోని క్యాంటీన్ వద్దకు వెళ్లి టీ తాగుతూ ప్రజలను పలకరించారు.... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్వి నందులాల్ పవార్, కోదాడ డిపో మేనేజర్ శ్రీ హర్ష సంబంధిత అధికారులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**గరిడేపల్లి,డిసెంబర్ 06(నినాదం న్యూస్):** విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో జరిగింది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన కర్నే వీరారెడ్డి (45) తన పొలం వద్ద తూములో రాయిపడడంతో ఇనుప పైపుతో రాయిని తీసే క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కలరు.

# క్యారెట్, యాపిల్ జ్యూస్..



200 గ్రాముల క్యారెట్లు
200 గ్రాముల యాపిల్
1 అంగుళం అల్లం ముక్క
రుచికి తగ్గట్టు రాక్ సాల్ట్

క్యారెట్, యాపిల్ ముక్కలుగా కోసుకుని బ్లెండర్‌లో వేసి బ్లెండ్ చేయండి. బ్లెండర్‌లో తగినన్ని నీళ్లు వేయండి. మీ టేస్ట్‌కు తగ్గట్టు.. కొంచెం రాక్ సాల్ట్ వేయండి. ఇది స్మూత్‌గా అయ్యే వరకు బ్లెండ్ చేయండి. మీకు కావాలంటే ఫిల్టర్ చేయండి. టేస్టీ, హెల్తీ.. జ్యూస్ రెడీ.

# టేస్టీ పెసరపప్పు హల్వా..

## రోగనిరోధక శక్తిని పెంచే స్వీట్ రెసిపీ ఇది

పెసరపప్పుతో చేసే ఆహారాలను చలికాలంలో కచ్చితంగా తినాలి. ఇది రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలను కలిగి ఉంటుంది. ఒకసారి పెసరపప్పు హల్వాను కూడా ప్రయత్నించండి. నేతితో నిండిన ఈ హల్వా రుచికరంగా ఉండటమే కాదు, ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది. అయితే మనం ఈ హల్వాలో పంచదారను వేస్తాము కాబట్టి మితంగానే తినాలి. డయాబెటిక్ పేషెంట్లు మాత్రం తినకపోవడం మంచిది. పెసరపప్పు హల్వాను ఎలా చేయాలో తెలుసుకోండి.

### కావలసిన పదార్థాలు

పెసరపప్పు - ఒక కప్పు
నెయ్యి - ముప్పావు కప్పు
పాలు - ఒక కప్పు
పంచదార - ఒక కప్పు
యాలకుల పొడి - అర స్పూను
బాదం తరుగు - ఒక స్పూను
పిస్తా తరుగు - ఒక స్పూను
కుంకుమపువ్వు రేకులు - నాలుగు
నీళ్లు - తగినన్ని



### పెసరపప్పు హల్వా రెసిపీ

1. పెసరపప్పు హల్వాను చేయడానికి ముందుగా పెసరపప్పును మూడు గంటల పాటు నానబెట్టేయాలి.
2. ఇప్పుడు దాన్ని మిక్సీలో వేసి గట్టిగా వచ్చేలా పిండిలా రుబ్బుకోవాలి.
3. నీళ్లు తక్కువగా వేస్తే ఈ పిండి గట్టిగా వస్తుంది.
4. ఒక గిన్నెలో ఒక టీ స్పూను పాలను వేసి కుంకుమపువ్వు రేకులను వేసి నానబెట్టాలి.
5. స్టవ్ మీద కళాయి పెట్టి నెయ్యి వేయాలి.
6. ఆ నెయ్యిలో ఈ పెసరపప్పు పేస్ట్‌ను వేసి చిన్న మంట మీద వేయించాలి.
7. నలభై నిమిషాల పాటు మాడిపోకుండా వేయించాలి.
8. అప్పుడు పెసరపప్పు గోల్డెన్ బ్రౌన్ రంగులోకి వస్తుంది.
9. ఇందులో కాచి చల్లార్చిన ఒక కప్పు పాలను కూడా వేసి బాగా కలుపుకోవాలి.
10. ఇది మొత్తం దగ్గరగా గట్టిగా అయ్యేవరకు కలుపుతూనే ఉండాలి.
11. అందులోనే యాలకుల పొడిని, పంచదారను కూడా వేసి బాగా కలపాలి.
12. పంచదార మొత్తం కరిగి హల్వాలో కలిసి దగ్గరగా అయ్యేవరకు స్టవ్ మీద ఉంచాలి.
13. ఆ తర్వాత బాదం, పిస్తా తరుగులను వేసి కలుపుకోవాలి.
14. పాలల్లో నానబెట్టిన కుంకుమపువ్వు రేకులను కూడా ఇందులో వేసి కలపాలి.
15. ఈ మొత్తం మిశ్రమం దగ్గరగా అయ్యేవరకు కలుపుతూనే ఉండాలి. తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి.

### పెసరపప్పులో ఎన్నో పోషకాలు

ఉంటాయి. అప్పుడప్పుడు ఈ పప్పును తినాల్సిన అవసరం ఉంది. ఈ పెసరపప్పు హల్వాను అతిథులకు వడ్డిస్తే మీకు మంచి ప్రశంసలు దక్కుతాయి. ఇందులో మనం బాదం, పిస్తా, పాలు, నెయ్యి వంటివి వాడాము. కాబట్టి శరీరానికి శక్తి కూడా అందుతుంది. అయితే చక్కెరను ఒక కప్పు వేశాము అందుకే దీన్ని మితంగా తినాలి. ముఖ్యంగా డయాబెటిక్ పేషెంట్లు ఈ స్వీటుకు దూరంగా ఉంటే మంచిది.

# వెల్లుల్లికారంతో చికెన్ ఫ్రై

## తినే కొద్దీ తినాలనిపిస్తుంది

### చికెన్ వేపుడు రెసిపీ

చికెన్ ఫ్రై పేరు వింటేనే ఎంతోమంది నాన్ వెజ్ ప్రియులకు నోరూరిపోవడం ఖాయం. ఎప్పుడూ ఒకేలాగా చికెన్ వేపుడు, చికెన్ కర్రీ, చికెన్ బిర్యాని చేసుకునే బదులు ఒకసారి కొత్తగా వెల్లుల్లి కారాన్ని వేసి చికెన్ ఫ్రై చేసి చూడండి. రుచి అదిరిపోతుంది. వెల్లుల్లి కారం విడిగా తిన్నా చాలా టేస్టీగా ఉంటుంది. ఇక చికెన్ ఫ్రై లో ఈ వెల్లుల్లి కారాన్ని కూడా వేస్తే ఆ వేపుడు మరింత రుచిగా మారుతుంది. ఇది కేవలం సాంబార్ అన్నంతో, బిర్యానితోనో జతగా తినేందుకే కాదు... స్నాక్స్ గా తినేందుకు ఉపయోగపడుతుంది. ఇది చాలా రుచిగా ఉంటుంది.

### వెల్లుల్లి కారం చికెన్ ఫ్రై రెసిపీకి వెల్లుల్లి కారం రెసిపీకి కావాల్సిన పదార్థాలు

యాలకులు - రెండు
జీలకర్ర - ఒక స్పూను
మిరియాలు - అర స్పూను
లవంగాలు - నాలుగు
కారం - ఒక స్పూను
వెల్లుల్లి రెబ్బలు - పది
ధనియాలు - రెండు స్పూన్లు
దాల్చిన చెక్క - చిన్న ముక్క

### కావాల్సిన పదార్థాలు

చికెన్ - అరకిలో
టమోటా - ఒకటి
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు-స్పూను
కారం - ఒక స్పూను
పసుపు - అర స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొత్తిమీర తరుగు-2 స్పూన్లు
నిమ్మరసం - అరస్పూను
నీరు - తగినన్ని
నూనె - మూడు స్పూన్లు

చికెన్‌తో పాటు వెల్లుల్లిలోని పోషకాలు కూడా మన శరీరానికి అందుతాయి. డయాబెటిస్ బారిన పడినవారు కచ్చితంగా ఈ రెసిపీని ట్రై చేస్తే మంచిది. ఇది శరీర బరువు పెరగకుండా అదుపులో ఉంచుతుంది. ఈ రెసిపీలో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.

### వెల్లుల్లి కారం చికెన్ ఫ్రై రెసిపీ

1. ముందుగా వెల్లుల్లి కారాన్ని రెడీ చేసుకోవాలి. దాల్చిన చెక్క, యాలకులు, లవంగాలు, జీలకర్ర ,మిరియాలు, ధనియాలు అన్నీ ఒకసారి వేయించి మిక్సీ జార్లో వేయాలి.
2. అందులోనే కారం, వెల్లుల్లి రెబ్బలు, రుచికి సరిపడా ఉప్పును కూడా వేసి పొడి చేసుకోవాలి.
3. అంతే వెల్లుల్లి కారం రెడీ అయినట్టే. ఇప్పుడు చికెన్ ఫ్రై చేయడానికి సిద్ధం చేసుకోండి.
4. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి.
5. నూనె వేడెక్కాక చికెన్ వేసి కలపాలి.
6. పైన మూత పెట్టి కాసేపు ఉంచితే చికెన్ లోని నీరు దిగుతుంది.
7. ఆ నీరు బాగా ఇంకిపోయాక ఉల్లిపాయలు, టమోటోలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పసుపు,కారం, ఉప్పు, కరివేపాకులు వేసి బాగా వేయించాలి.
8. చిన్న మంట మీద పెట్టి దీన్ని ఫ్రై చేయాలి.
9. తర్వాత వెల్లుల్లి కారం పేస్టును కూడా కలిపి ఫ్రై చేసుకోవాలి.
10. చివర్లో కొత్తిమీర తరుగును, కరివేపాకులను జల్లుకొని స్టవ్ కట్టేయాలి.
11. అది చల్లారాక నిమ్మ రసాన్ని వేసుకుంటే టేస్టీగా ఉంటుంది.
12. ఇది వేడి వేడిగా తింటే నోరూరిపోతుంది.



# బీట్‌రూట్, ఉసిరి జ్యూస్..



బీట్‌రూట్ ముక్కలు - 1 కప్పు
ఉసిరి ముక్కలు - 1 కప్పు
అల్లం - 1/2 అంగుళం
పుదీనా ఆకులు - 5-6
వేయించిన జీలకర్ర పొడి - 1/2 టీస్పూన్
నల్ల ఉప్పు - 1/2 స్పూన్
నిమ్మరసం - 1/2 స్పూన్
తేనె - 1/2 స్పూన్
నీళ్లు - 1 కప్పు

తరిగిన బీట్‌రూట్, ఉసిరి, అల్లం, పుదీనా ఆకులను బ్లెండర్‌లో వేయండి. ఇది మెత్తగా అయ్యే వరకు మిక్స్ చేయండి. దానిలో నీళ్లు పోయండి. ఆ తర్వాత జీలకర్ర పొడి, నల్ల ఉప్పు, నిమ్మరసం, తేనె వేసి మళ్లీ బ్లెండ్ చేయాలి. గ్లాస్‌లో వేసుకుని సర్వ్ చేసుకోండి.



# ఉప్పొంగుతోన్న అఘ అంద సౌందర్యం

## ఒక రోజు.. ప్రేమకథ

దక్షిణాదిలో తిరుగులేని గుర్తింపును సంపాదించుకున్న అగ్ర కథానాయిక సాయిపల్లవి ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి పెడుతున్నది. 'రామాయణ' చిత్రం ద్వారా ఆమె హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్‌తో కలిసి ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నది. అమీర్‌ఖాన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు సునీల్‌పాండే దర్శకుడు.
ఈ చిత్రానికి 'ఏక్ దిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని అమీర్‌ఖాన్ స్వయంగా వెల్లడించారు. హృద్యమైన ప్రేమకథాంశమిదని, ఈ సినిమాతో సాయిపల్లవి ఉత్తరాది యువతకు చేరువవుతుందని చిత్రబృందం పేర్కొంది.
ఇదిలావుండగా ఇటీవల విడుదలైన 'అమరన్' చిత్రంలో సాయిపల్లవి అద్భుతాభినయానికి సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సినిమా బాలీవుడ్‌లో కూడా హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి హిందీ సినిమాల తాలూకు అప్‌డేట్స్‌పై అక్కడి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Soyagam